# మండల పరిషత్ కార్యాలయానికి. ఇంజనీరింగ్ అసిస్టెంట్ చోటా బాస్..!

- హుకుంపేట మండల పరిషత్ కార్యాలయంలో అన అధికార వ్యవస్థ పాలనా..?
- ఎంపీడీవోపై విమర్శలు -- సచివాలయం ఉద్యోగి పెత్తనంపై ఆరోపణలు

**హుకుంపేట పెన్ పవర్ ఫిబ్రవరి 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికార వ్యవస్థ తలకిందులైందా? అన్న అనుమానాలకు తావిస్తున్న పరిస్థితులు వెలుగులోకి వస్తున్నాయి. మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయం పరిధిలో పనిచేయాల్సిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ అనధికారికంగా ( చోటా బాస్ ) కీలక పాత్ర పోషిస్తున్నాడన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి.

రంగశిల పంచాయతీ సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించాల్సిన విజయ్ భాస్కర్ ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయంలోనే కొనసాగుతూ, ఎంపీడీవో చేయాల్సిన పనులన్నీ ఆయనే చేస్తూ. నేనే బాస్ అన్నరీతిలో ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది అన్ని శాఖలకు సరిపోయినప్పటికీ ఎంపీడీవో పిఏ గా కారు డ్రైవర్గా ఎంపీడీవో అవతారం ఎత్తాల్సిన పని ఏమి వచ్చింది అన్న ఆరోపణలు వినిపిస్తుంది. అధికారులు, మరియు కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో విజయ్ భాస్కర్ యొక్క అసలు పాత్ర ఏమిటి.

2025లో ఎంపీడీవోగా రమాదేవి హుకుంపేటకు వచ్చినప్పటి నుంచి ఆమెకు వాహనం లేకపోవడంతో విజయ్ భాస్కర్ ఇంటి నుంచే ఆఫీస్‌కు ఆమె రాకపోకలు కొనసాగుతున్నాయని, ఏడాదిగా 24 గంటలపాటు మండల కార్యాలయంలోనే ఆయన విధులు నిర్వహిస్తున్నారని చెబుతున్నారు.


మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సహా అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు పెట్టాలంటే తప్పనిసరిగా విజయ్ భాస్కర్ దగ్గరకే వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. ఆయన చెప్పిందే తుది నిర్ణయంగా మారిందని, నచ్చిన వారికి వెంటనే బిల్లులకు' కీ'లు పేడుతునారు అని పర్సంటేజీలు మాట్లాడితేనే బిల్లులు కదులుతున్నాయని, డబ్బులు వచ్చే వరకు ఫైళ్లను అడ్డుపెట్టడం జరుగుతోందని బహిరంగంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మరోవైపు రంగశిల పంచాయతీలో ఇంజనీరింగ్ సేవల కోసం పట్టాం పంచాయతీ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను డిప్యుటేషన్‌పై నియమించినప్పటికీ, అసలు రంగశిల పంచాయతీ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను మండల కార్యాలయంలో ఎందుకు ఉంచారన్న ప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టత లేదు. అధికారిక ఉత్తర్వులు లేకుండానే ఒక సచివాలయం ఉద్యోగి మండల కార్యాలయంలో కీలక నిర్ణయాలు తీసుకోవడం నిబంధనలకు విరుద్ధమా కాదా అన్న అంశంపై ప్రశ్నలు. వ్యక్తమవుతున్నాయి.

ఆయన ఏం చెప్తే అదే జరుగుతోంది ఎంపీడీవో కూడా అదే మాటపై నిర్ణయాలు తీసుకుంటున్నారు అన్న ఆరోపణలు మొత్తం మండల పరిపాలనపై నమ్మకాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. పనులు పూర్తయినా బిల్లులు రాక కాంట్రాక్టర్లు అప్పులు, వడ్డీ భారం మోయాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ వ్యవహారంలో సచివాలయం ఉద్యోగిని ఎంపీడీవో కార్యాలయంలో ఎందుకు నియమించారు అసలు బిల్లుల 'కీ' ఎవరి లాగిన్‌లో ఉన్నాయి ఆరోపణలపై ఎంపీడీవో పాత్ర ఏమిటి అన్న అంశాలపై జిల్లా స్థాయి అధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి నిజానిజాలు బయటపెట్టాలని స్థానికులు, ప్రజాప్రతినిధులు ప్రజా సంఘాలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఇలానే సాగితే మండల పరిషత్ కార్యాలయం అధికారుల వ్యవస్థ దెబ్బతింటుంది విజ్ఞానవేతలు ఉద్యోగులు అంటున్నారు




## పెదవలస ఆస్పత్రికి సామాగ్రి అందజేసిన ఎస్‌బీఐ ప్రతినిధులు

- రోగుల సౌకర్యార్థం ఎస్‌బీఐ సేవా కార్యక్రమం







**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 18:**గూడెం కొత్త వీధి మండలంలోని పెదవలస ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్ ప్రతినిధులు సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా కుర్చీలు మరియు ఇతర అవసరమైన సామాగ్రిని అందజేశారు.ఆస్పత్రికి వచ్చే రోగులు నిరీక్షణలో ఇబ్బందులు పడకుండా ఐరన్ కుర్చీలను ఏర్పాటు చేశారు. ఈ సామాగ్రిని స్థానిక వైద్యాధికారి పృథ్వీషాకు బ్యాంక్ ప్రతినిధులు అధికారికంగా అందించారు. బ్యాంక్ ప్రతినిధులు అందజేసిన కుర్చీలు, ఇతర వస్తువులు రోగులకు మరియు ఆస్పత్రికి వచ్చే ప్రజలకు ఉపయోగపడేలా సద్వినియోగం చేసుకుంటామని వైద్యాధికారి తెలిపారు. ఈ సేవా కార్యక్రమంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పృద్విష,డాక్టర్ చందన్ కుమార్,కే.డి పేట స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయ, మరియు అవేర్ కో ఆర్డినేటర్ కంకిపాటి కృష్ణ పడాల్,మాజీ ఎంపీటీసీ కంకిపాటి రామారావు ఆస్పత్రి వైద్య సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## విశాఖ విజయవాడకు 'నైట్ రైడర్' సర్వీస్ ప్రారంభం




- ఏసీ బస్సుల టైమింగ్స్ మార్పు ఆర్కే బీచ్ నుంచి ప్రత్యేక సర్వీసులు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 18 :**ఏపీఎస్ఆర్టీసీ విశాఖపట్నం డిపో ఆధ్వర్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం విశాఖపట్నం నుంచి విజయవాడకు నూతన 'నైట్ రైడర్'ఏసి సీటర్ కం స్లీపర్ బస్సు సర్వీస్‌ను ప్రారంభించింది. రాత్రి ప్రయాణం చేసే వారికి మరింత సౌకర్యం కల్పించేందుకు ఈ సేవను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

ప్రతిరోజూ రాత్రి 9:30 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరే ఈ నైట్ రైడర్ సర్వీస్‌లో సీటర్‌తో పాటు స్లీపర్ సదుపాయం కూడా కల్పించబడింది. ఎయిర్ కండిషన్డ్ సౌకర్యం, అనుభవజ్ఞులైన డ్రైవర్లు, భద్రతా ప్రమాణాలతో ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించనుంది.

అదే సమయంలో విశాఖపట్నం డిపో నుంచి నడిచే ఏసీ బస్సుల టైమింగ్స్‌లో కూడా మార్పు లు చేసినట్లు అధికారులు తెలిపారు.


కొత్త సమయాలు ఇలా ఉన్నాయి

ఉదయం 6:00 గంటలు, ఉదయం 8:00 గంటలు, ఉదయం 11:00 గంటలు, మధ్యా హ్నం 12:30 గంటలు మరియు రాత్రి 9:30 గంటలు (స్లీపర్ / నైట్ రైడర్).ప్రయాణికులు టికెట్లను ఆన్‌లైన్ ద్వారా లేదా విశాఖపట్నం ఆర్టీసీ బస్ స్టేషన్‌లో ముందస్తుగా బుక్ చేసు కోవచ్చని సూచించారు. అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా రిజర్వేషన్ సౌకర్యం అందుబాటులో ఉందని పేర్కొన్నారు.

ఇక అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ సందర్భంగా ఆర్కే బీచ్ నుంచి నగరంలోని పలు ప్రాంతాలకు, అలాగే ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు కూడా నడపనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ ప్రత్యేక సర్వీసుల ద్వారా కార్య క్రమానికి హాజరయ్యే ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పించనున్నట్లు వివరించారు.

## కాంక్రీట్ కల్వర్టుల నిర్మాణం సరే - పనుల పర్యవేక్షణ ఏది!






- మూడు కోట్ల 34 లక్షలు కాంక్రీట్ కల్వర్టు
- భారీ నిర్మాణానికి "చెంబు నీళ్లతో సరి" కనిపించని వాటర్ ట్యాంక్!
- భారీ బలవంతుల నిర్మాణదారులతో మంతనాలు!గెడ్డ నిర్మాణం కుదించేందుకు చర్యలు !
- కల్వర్టు నిర్మాణ పనులలో ర్యాంప్ ఎక్కడ? బాబ్కాట్ (మినీ జె సి బి) కి దారి ఏది ?

**విశాఖ తూర్పు,పెన్ పవర్, ఫిబ్రవరి 18** శ్రీకాంత్ నగర్ లో ప్రధాన కాలువకు ఆనుకుని ఉన్న భారీ భవంతుల నిర్మాణ సమయంలో గెడ్డ ఆక్రమణలు జరుగుతున్నాయని ప్లానింగ్ అధికారులకు తెలియజేసినా పట్టనట్టు వ్యవహరించి నిర్మాణదారులకు కొమ్ము కాసిన అధికారులు.గెడ్డను ఆక్రమించి ప్రహరీ, దానికి ఆనుకుని బాత్రూంలు నిర్మాణం చేపట్టినా చర్యలు చేపట్టని పట్టణ ప్రణాళిక అధికారులు. ప్రస్తుతం శ్రీకాంత్ నగర్ లో జరుగుతున్న గెడ్డ ఆధునీకరణ పనులకు గెడ్డకు ఆనుకుని ఉన్న భారీ బవంతులు ప్రహరీ గోడలు బాత్రూములు గెడ్డ నిర్మాణానికిఅడ్డుగా ఉన్నా వాటిని తొలగించకుండా "ప్రక్కకు గెడ్డ దారిని మళ్లించేందుకు మంతనాలు సాగుతున్నాయి అన్నదానికి అధికారులు కాలయాపన కారణం కాదా ! నిర్ణీత గడువులోగ పనులు చ పూర్తిచేయాలని ఎమ్మెల్యే ఆదేశాలు పట్టించుకోని అధికారులు.

గెడ్డకు అనుకుని నిర్మించిన నిర్మాణాల పత్రాలను అధికారులు పునర్ పరిశీలించాలి. కానీ అటువంటి చర్యలకు అధికారులు సాహసించగలరా! అన్నది ప్రశ్నార్థకంగా మారింది. వరల్డ్ విజన్ స్కూల్ సమీపంలో నిర్మిస్తున్న గెడ్డ ఆధునిక పనులను సంబంధిత అధికారులు పరిశీలించాలని, కాలువ పూడికలు తొలగించాలంటే జెసిపి కి ప్రవేశం ఏది ర్యాంప్ ఎక్కడా! అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.






## కంబిడి బొంజుబాబు పింఛన్ నిలుపుదలచేస్తే ఊరుకోం...!

గూడ గ్రామ ప్రజలు



**హుకుంపేట పెన్ పవర్ ఫిబ్రవరి. 18:**గూడ గ్రామం నకు చెందిన ఓలేసు సువర్ణ తండ్రి. ప్రసాద్ మరియు అదే గ్రామం నకు చెందిన కంబిడి బొంజుబాబు అను ఇరువురుకు ప్రభుత్వ భవనం విషయమై గొడవ పడ్డారు విషయం తెలుసుకున్న సంబందించిన అధికారులు వెంటనే స్పందించి గొడవను సర్దు చేశారు ఇలా ఉండగా తమకు న్యాయం జరగలేదని అక్కస్సు మనసులో ఉంచుకొని ఓలేసు సువర్ణ జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో పెట్టడంతో కలెక్టర్ సంబంధిత అధికారులకు సమస్య పరిష్కరించాలని ఆదేశించారు దీంతో బుధవారం. ఎంపీడీవో ఆఫీస్ లో విచారణ నిమిత్తం జిల్లా పంచాయతీ అధికారి డి డి ఓ ఎంపీడీఓ సమక్షంలో విచారణ చేసి రిపోర్ట్ జిల్లా కలెక్టర్కు సమర్పించడం జరుగుతుంది అని అన్నారు. ఐతే ఈకార్యక్రమంలో గూడ గ్రామ పెద్దలు ఆడ మగని తేడాలేకుండా హుకుంపేట ఎంపీడీవో ఆఫీసుకు చేరుకొని. కంబిడి బొంజుబాబు కు పింఛన్ నిలుపుదల చేయకూడదని ఆలా నిలుపుదల. చేస్తే ఊరుకోమని అంతేకాకుండా గ్రామ ప్రజల అభిప్రాయ సంతకాల సేకరణ పత్రం కూడా సమర్పించారు అలాగే అవసరం ఐతే ధర్నా చేస్తామని ఈ సందర్భంగా గూడ గ్రామ ప్రజలు హెచ్చరించారు

## అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో 139 మంది అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల జారీకి ఆమోదం

జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు, పెన్ పవర్,ఫిబ్రవరి 18 :** అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ మొదటి విడత సమావేశం బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో 2026-2027 ద్వైవార్షిక కాలానికి అక్రిడిటేషన్లు కోరుతూ, మీడియా సంస్థలు, వారి ప్రతినిధుల నుండి అందిన 000 ధరఖాస్తులను ఆంధ్రప్రదేశ్ మీడియా అక్రిడిటేషన్ నిబంధనలు ప్రకారం కమిటీ పరిశీలన చేసి అర్హులైన 139 మందికి అక్రిడిటేషన్ల జారీకి ఆమోదించింది.

అక్రిడిటేషన్లు ఆమోదించిన జర్నలిస్టులు అందరికీ త్వరలోనే అక్రిడిటేషన్ కార్డులు పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను జిల్లాలో అర్హులైన వారందరికీ సమగ్రంగా అందేలా చర్యలు గైకొంటున్నామని, సమాజాభివృద్ధి, జిల్లా ప్రగతి కొరకు జర్నలిస్టులు తమ వంతు భూమికను నిబద్ధతో చైతన్యవంతంగా నిర్విహించాలని కోరారు.

ఈ సమావేశంలో కమిటీ మెంబర్ కన్వీనర్, డిఐపిఆర్ఓ

కె బాల మాన్ సింగ్ వర్చువల్ లో, డివిజనల్ పి ఆర్ ఓ కే. వెంకట్రావు, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు,

టి .సునీల్ కుమార్ , పి. లక్ష్మణ్, వి .నాగేశ్వరరావు పీ డీ. చక్రవర్తి , సత్యనారాయణ, కాసిం వల్లి , కిషోర్ కుమార్ , ప్రశాంత్ , హరిబాబు, సతీష్ ,జిల్లా సమాచార శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పన్ను బకాయిల వసూళ్లపై కఠిన చర్యలు

కాకినాడ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాసు

**కాకినాడ, పెన్ పవర్,ఫిబ్రవరి 18:**కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఆస్తిపన్ను, నీటి చార్జీలు మరియు ఇతర పన్ను బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తూ డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.స్మార్ట్ సిటీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్లు, రెవెన్యూ అధికారులు (ఆర్వోలు), సచివాలయ సెక్రటరీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్ను వసూళ్లలో ఏకరీతి విధానాన్ని అనుసరించాలని సూచించారు. "ప్రతి వార్డులో బకాయిల జాబితాను స్పష్టంగా రూపొందించి, వచ్చే పది రోజుల్లో ఎంత మొత్తం వసూలు చేయగలమో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి" అని ఆదేశించారు.

ప్రత్యేకంగా కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ ఆస్తులపై ఉన్న బకాయిలను వెంటనే గుర్తించి సంబంధిత శాఖలకు డి.ఓ లెటర్లు పంపాలని సూచించారు. బిఎల్టిసి సహా అన్ని ప్రభుత్వ సంస్థలు కూడా పన్నులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఇంటి పన్నులు, నీటి చార్జీలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. "కొంతమంది ఆస్తిపన్ను విషయంలో స్పందిస్తున్నా,నీటి చార్జీలను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇలాంటి ద్వంద్వ వైఖరిని అనుమతించం" అని పేర్కొన్నారు.వార్డు వారీగా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, ప్రతి స్పెషల్ ఆఫీసర్ రోజువారీ ప్రగతి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వచ్చే 10 రోజులు ప్రత్యేక వసూళ్ల దినాలుగా పాటించి లక్ష్య సాధనకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ప్రతి అధికారి తన పరిధిలో జారీ చేసిన నోటీసులు, వసూలైన మొత్తాల వివరాలను సమర్పించాలని సూచించారు.నగర అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలకు పన్ను వసూళ్లు కీలకమని, ప్రజల సహకారంతో కాకినాడను ఆర్థికంగా బలోపేతం చేయాలని డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాసు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డి.ఈ. లక్ష్మీ నారాయణ, స్పెషల్ ఆఫీసర్లు, రెవెన్యూ అధికారులు, సచివాలయ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

